క్లుప్తంగా

జాతీయస్థాయి క్రీడాకారులకు ప్రోత్సాహకాలు



గంభీరావుపేట: మండలంలోని కొత్తపల్లి నుంచి త్రో బాల్ జాతీయస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన వారికి కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా ప్రభుత్వం నిధుల ద్వారా రూ. 40వేల విలువైన క్రీడా సామగ్రిని అందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు సోమవారం క్రీడాకారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి రూ. 10వేలు ఆర్థికసాయంగా అందించారు. కార్యక్రమంలో నాయకులు గంగి స్వామి, మేడ భాస్కర్, గుర్రం రాజుగౌడ్, రాజనర్సు, గోపాల్ రెడ్డి, విఠల్‌గౌడ్, అజం, మహిపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న బోయినపల్లి వినోద్‌కుమార్

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు దంపతులు, కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 25 వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని ఆలయకమిటీ సభ్యులు పేర్కొన్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మాజీ రాష్ట్ర టెక్స్‌టైల్స్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, గజభీంకార్ రాజన్న, మచ్చ శ్రీనివాస్, మోర రాజు, అంకారపు అనిత, రాపెల్లి ఆనందం తదితరులు ఉన్నారు.

విచారణకు రాని అధికారులు

గంభీరావుపేట: గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఫిర్యాదుపై సోమవారం విచారణ చేపడుతామని జెడ్పీ సీఈవో ఇటీవల ఉత్తర్వులు జారీచేశారు. ఫిర్యాదుదారుడు మంగళి చంద్రమౌళి గంటల తరబడి పంచాయతీ కార్యాలయంలో నిరీక్షించినా ఏ ఒక్క అధికారి అటు వైపు రాలేదు. దీంతో చంద్రమౌళి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల దుస్తుల కోసం నిధులు డ్రా చేసి వారికి కొనివ్వలేదని, అధికారుల పనితీరుపై చంద్రమౌళి ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

అనాథలకు దుస్తులు పంపిణీ



చందుర్తి: మండలంలోని మూడపల్లి గాస్పల్ ప్రేయర్ చర్చిలో 50మంది అనాథలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా అదే గ్రామానికి చెందిన పుల్కం మధు అనే ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ గోలి నర్సింహరెడ్డి, పుల్కం నారాయణ, కూట్కూరి పర్సయ్య, కనకరాజు, కొమ్ము రాజనర్సు, గోలి శ్రీనివాస్, బొడ్డు ప్రకాశ్ పుల్కం కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థీయ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు సాయిచంద్ర, సంధ్యారాణి మాట్లాడుతూ..విద్యార్థులు కళాశాలతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతివిద్యార్థి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. విద్యార్థులకు స్టడీ అవర్‌లో హార్ట్ ఫుల్ నెస్ నిర్వాహకులు అల్పాహారం అందించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పర్శరాములు,అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

డీఎంహెచ్‌వోకు పుష్పగుచ్ఛం అందజేత



డీఎంహెచ్‌వో రజితకు శుభాకాంక్షలు తెలుపుతున్న చింతోజు భాస్కర్

సిరిసిల్లటౌన్: డీఎంహెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రజితకు మానేరు స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్ చింతోజు భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం వైద్యశాఖ కార్యాలయంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

సూచిక బోర్డులేవీ ?

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామ శివారు మల్లికార్జునస్వామి ఆలయం సమీపంలో మూల మలుపులు ప్రమాదకరంగా మారింది. ఆరునెలల వ్యవధిలో వివిధ ప్రమాదాల్లో 10మంది గాయపడగా ఒకరు మృతిచెందారు. అయినా అధికారులకు పట్టింపు లేకుండా పోయింది. వాహనదారులకు పూర్తిగా దగ్గరకు వచ్చేవరకు మూల మలుపు కనిపించడం లేదు. ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రమాదకరంగా ఉన్న ఈ మలుపుల వద్ద కనీసం సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



అల్మాస్‌పూర్ వద్ద ప్రమాదకరంగా మూలమలుపు

మహాసభలను విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోనరావుపేట: రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని మండల విద్యాధికారి మురళినాయక్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు కోరారు. మహాసభల పోస్టర్‌ను మండలకేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైజ్ఞానిక మహాసభలు నల్గొండలో డిసెంబర్ 28, 29, 30న నిర్వహిస్తున్నామన్నారు. 28 ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, తదితరులు హాజరుకానున్నారన్నారు. సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రావు, మండలఅధ్యక్షుడు వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరిసిల్ల ఎడ్యుకేషన్: యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సిరిసిల్ల మండల విద్యాధికారి దూస రఘుపతి సోమవారం ఆవిష్కరించారు. యూటీఎఫ్ సిరిసిల్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఈనెల నల్గొండలో 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలన్నారు.



వేములవాడరూరల్: పీవీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



ఇల్లంతకుంట : పీవీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

పీవీకి ఘన నివాళి

వేములవాడరూరల్/ఇల్లంతకుంట/ఎల్లారెడ్డిపేట : మాజీ ప్రధాని, పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడని హెచ్‌ఎం విక్కుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. వేములవాడ పట్టణంలో పలు పాఠశాలలతో పాటు న్యూ అర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పీవీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఇల్లంతకుంటలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళి అర్పించారు.

ఘనంగా రైతు దినోత్సవం



వేములవాడ : మున్నూరుకాపు సత్రం వద్ద రైతులను సన్మానిస్తున్న కాపు సంఘం నాయకులు



బోయినపల్లి: కేక్ చేస్తున్న నాయకులు

వేములవాడ: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా వేములవాడ మున్నూరుకాపు సంఘం ఆవరణలో పలువురు రైతులను కాపు సంఘం నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కూరగాయల కొమురయ్య, నామాల పోచెట్టి, గోపు బాలరాజు, మారం కుమార్, కూరగాయల మల్లేశం, రాజు, కొండ నర్సయ్య, చిలుక రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బోయినపల్లి రైతుసంఘం ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాసరెడ్డి, లెంకల సత్యనారాయణరెడ్డి, మెరుపుల గంగాధర్, కోరె కొమురయ్య, ద్యావ నరేందర్‌రెడ్డి, నాగం అనిల్, గుంటి తిరుపతి, పెగ్గెర్ల శంకర్, సుధాకర్, సంబ కొమురయ్య, లక్ష్మి నారాయణ, మల్లేశం, రాజు తదితరులు ఉన్నారు.

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు నవీన్‌చారి ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్‌చైర్మన్ గంట వెంకటేశ్‌గౌడ్, గ్రామస్తులు బండారి బాల్‌రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు ఆహార పొట్లాలు పంపిణీ



వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ ప్రాంతంతోపాటు జాత్రాగ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో ఉంటున్న వృద్ధులకు మై వేములవాడ ట్రస్టు ప్రతినిధులు సోమవారం ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. 150 మందికి ఆహార పొట్లాలు పంపిణీ చేసినట్లు మధు మహేశ్ తెలిపారు. గత 1339 రోజులుగా నిత్యన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా అన్నదానం చేయాలనుకునే వారు తమ ట్రస్టు ద్వారా చేయొచ్చని విజ్ఞప్తి చేశారు.

గణిత దినోత్సవం



ఇల్లంతకుంట : గణిత పితామహుడు రామానుజన్ జయంతి సందర్భంగా మండలకేంద్రంలోని శ్రీవాణి పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ గనగోని శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, రచన, సన, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్ లో సోమవారం గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులకు రంగోలి మ్యాథ్స్, క్విజ్ పోటీలు, ఐటీ పరీక్ష, గణిత ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలి

బోయినపల్లి: బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే దారిలో మండలంలోని స్తంభంపల్లి గంజివాగు వద్ద నిర్మిస్తున్న హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మాజీ సర్పంచ్, గ్రామస్తులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. నిర్మాణ పనులు నిలిపివేసి ఆరునెలలు గడుస్తున్నా పనులు ఇంకా మొదలుకాలేదన్నారు. బ్రిడ్జి స్లాబ్ పనులు త్వరగా చేపట్టేలా చొరవ తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవించారు.

ఎరువుల పిచికారీ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి



మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి సురేశ్‌రెడ్డి

ఇల్లంతకుంట : పంటపొలాల్లో రసాయనిక ఎరువులు పిచికారీ చేసే సమయంలో విధిగా మాస్కులు చేతి గ్లౌజ్‌లు ధరించాలని మండల వ్యవసాయ అధికారి సురేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పొత్తూరు రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో రైతులకు సేఫ్టీ కిట్స్ అందజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి లలిత, రైతులు పాల్గొన్నారు.

'క్రిస్మస్‌కు పిల్లలను పంపండి'



నిరసన తెలుపుతున్న పేరెంట్స్

వేములవాడఅర్బన్: క్రిస్మస్‌కు తమ పిల్లలను ఇంటికి పంపించాలని కోరుతూ వేములవాడ పట్టణంలోని బోయినపల్లి గురుకుల పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ఏడాదికోసారి వచ్చే క్రిస్మస్‌కు తమ పిల్లలను ఇంటికి పంపించమనడం సరికాదన్నారు. మధ్యాహ్నం వరకు గేట్ వద్దనే ఉన్నా ప్రిన్సిపాల్ కనీసం కలిసేందుకు కూడా అనుమతి ఇవ్వలేదన్నారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డిని వివరణ కోరగా క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం రెండు రోజులు మాత్రమే సెలవు ప్రకటించినట్లు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం విద్యార్థులను పంపిస్తానని తల్లిదండ్రులకు చెప్పినట్లు తెలిపారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్



సింగారంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న కృష్ణహరి

ఎల్లారెడ్డిపేట: రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు, గ్రామాల వారీగా విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి అన్నారు. మండలంలోని సింగారంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న లూజ్‌వైర్లు, కూలే స్తంభాలు, చెట్లకు తాకుతున్న వైర్లు లాంటి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. నాయకులు ఉస్మాన్, సింగారం దేవరాజు, నర్సాగౌడ్, సెస్ ఏఈ పృథ్వీధర్‌గౌడ్, లైన్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్

ఇల్లంతకుంట: మండలకేంద్రంలో సెస్ విద్యుత్ బకాయిల వసూళ్ల కోసం సోమవారం అధికారులు ప్రత్యేక డ్రైవ్ కొనసాగించారు. కార్యాలయ ఏఈ నగేశ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో దాదాపు రూ.కోటికి పైగా విద్యుత్ బకాయిలు ఉన్నట్లు తెలిపారు. సోమవారం చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో రూ.2లక్షల 39 వేలు వసూలైనట్లు చెప్పారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి, రాజేశం, పరశురాం, లైన్‌మన్ ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో మాజీ ఉపసర్పంచ్ లింగాల అంజాగౌడ్ భార్య వరలక్ష్మి అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబసభ్యులను సోమవారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించారు. ఆయనవెంట మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, నాయకులు పందిర్ల పర్శరాములుగౌడ్, నరేంద్ర తదితరులున్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌కు చెందిన కూలీ పర్స రాజు అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి పరామర్శించారు. ఇక్కడ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, బీసీ మండల అధ్యక్షుడు ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ భాను, కరుణాకర్, బాలయ్య, రాజు, అంజనేయులు, నర్సింలు,కొండయ్య, నర్సయ్య తదితరులున్నారు.



వేములవాడ: వేములవాడ పట్టణంలోని సాయినగర్‌లో బైపాస్‌రోడ్డుకు వెళ్లే మార్గంలో రోడ్డును ఆక్రమించి ర్యాంప్ నిర్మిస్తున్నట్లు సోమవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ కమిషనర్ అన్వేష్ స్పందించారు. రోడ్డుపై ఉన్న ర్యాంప్‌ను తమ వాహనంతో తొలగింపజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి స్పందన

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

విద్యార్థుల హాజరుశాతం పెంచాలి



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

కోనరావుపేట: కళాశాలలో విద్యార్థుల హాజరుశాతం పెంచాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. కేదారేశ్వర్ కోరారు. మండలకేంద్రంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సోమవారం సమావేశం నిర్వహించారు. హాజరుశాతం తక్కువగా ఉన్న, పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థుల హాజరుశాతం, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తల్లిదండ్రులు పిల్లల్ని కళాశాలకు పంపాలన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి పరీక్ష ఫీజును తీసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భూమేశ్, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ బృందం పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న అర్బన్‌బ్యాంకు చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ

సిరిసిల్లటౌన్: సహకార అర్బన్‌బ్యాంకు నూతనంగా ముద్రించిన క్యాలెండర్లను చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. సోమవారం బ్యాంకు పాలకవర్గంతో కలిసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షుడు అడ్డగట్ల మురళి, డైరెక్టర్లు గుడ్ల సత్యానందం, చొప్పదండి ప్రమోద్, పాటి కుమార్‌రాజు, బుర్ర రాజు, వేముల సుక్కమ్మ, అడ్డగట్ల దేవదాసు, ఎనగందుల శంకర్, వలుస హరిణి, పత్తిపాక సురేశ్, కోడం సంజీవ్, సీఈవో పత్తిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి నుంచి ఇసుక ధర పెంపు



మాట్లాడుతున్న తహసీల్దార్ సుజాత

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండల పరిధిలోని మల్లారం, లింగంపల్లి నుంచి తరలిస్తున్న ఇసుక రీచ్‌ల ద్వారా ఇసుక ధర పెరగనున్నట్లు వేములవాడ రూరల్ తహసీల్దార్ సుజాత తెలిపారు. గతంలో ట్రాక్టర్‌కు 300 డీడీ చెల్లించేవారని, జనవరి 1 నుంచి 480 డీడీ చెల్లించాలన్నారు. గతంలో కంటే రూ.180 పెంచినట్లు జిల్లా అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ధరలు పెంచినట్లు ఆమె తెలిపారు. డీడీలు చెల్లించి అనుమతులు తీసుకున్న వారు మాత్రమే ఇసుక తీసుకోవాలని, అనుమతులు లేకుండా ఎవరూ ఇసుక తరలించినా చర్యలు తీసుకుంటామన్నారు. కొంతమంది ఇసుకను తరలిస్తున్నారని వస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. ట్రాక్టర్ నంబర్లతో డీడీలు చెల్లించిన వారికి మాత్రమే అనుమతులు ఇస్తున్నట్లు తెలిపారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు



వేములవాడరూరల్: 'శ్రీ చైతన్య'లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు, అధ్యాపకులు



తంగళ్లపల్లి: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఏఎంసీ చైర్‌పర్సన్

వేములవాడరూరల్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్, శ్రీ చైతన్య స్కూళ్లతో పాటు వివిధ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పిల్లలు ఏసుక్రీస్తు, శాంతా క్రస్, వివిధ వేషధారణలో ఆహుతులను ఆకట్టుకున్నారు. కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ శ్రీసన్నిధి వెంకటకృష్ణ, శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సుధేశ్, అధ్యాపక బృందం అంజయ్య, అరుణ్, రజిత, ప్రవళిక, మమత, సుధాకర్, పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: సమాజంలోని అన్ని పండుగలు, మతాలను ప్రభుత్వం గౌరవిస్తుందని ఏఎంసీ చైర్మన్ సాబేరా బేగం అన్నారు. మండలకేంద్రంలోని ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రైస్తవులకు విందు ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. ఎంపీడీవో సత్తయ్య, ఆర్‌ఐ సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ఇమ్మానియోల్ చర్చ్ ఆవరణలో తహసీల్దార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్లో విందు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్‌చేసి వేడుకలు జరిపారు. ఇన్‌చార్జి తహసీల్దార్ జయంత్‌కుమార్, జిల్లా పాస్టర్స్ ఉపాధ్యక్షుడు జేమ్స్ రెడ్డి, వెంకట రెడ్డి, నక్క ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ దత్తసాయి గార్డెన్స్‌లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మండలంలోని క్రైస్తవులకు విందు ఏర్పాటుచేశారు. నవజ్యోతి స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ సురేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి కేక్ కట్‌చేశారు. స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో మండల పాస్టర్ అసోసియేషన్ అధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు పౌలు, ఏఎంసీ వైస్ చైర్మన్ లక్ష్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, ఎంపీడీవో వాజిద్, తదితరులున్నారు.